10

# ఆరాధించుట అనేదాని గురించి క్రైస్తవులేమని నమ్ముచున్నారు

యేసు యిలా చెప్పియున్నాడు, "దేవుడు ఆత్మ గనుక ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించవలెననెను" (యోహాను 4:24). దేవునియందు విశ్వసించినవారు నిత్యము ఆయనను ఆరాధిస్తారు. ఈ రోజుల్లోకూడా క్రీస్తునందు విశ్వాసమున్నదని చెప్పుకునేవారు ఏదో ఒక విధంగా దేవుని ఆరాధిస్తుంటారు. కొన్ని కొన్ని సంఘాల్లో యాజకులు పదాలు వల్లిస్తుంటే సంఘం తిరిగి ఆ మాటలే ప్రతిగావ్వలిస్తువుంటారు. కొందరు వారి సంఘశాఖలు అధికారపూర్వకంగా నిర్ధారించని పాటలు, ప్రార్థనలు ఆరాధనా క్రమ పట్టికలు అనుసరించక స్వంతగా స్వాతంత్ర్యాన్ని ప్రకటించే విధాలను అనుసరిస్తారు కొందరైతే పరిశుద్ధాత్మ నింపుదల, భాషలు మాట్లాడుతూ దేవున్ని ఆరాధిస్తారు. దానికి విభిన్నంగా కొందరు నిశబ్దారాధనలు నిశబ్ద ప్రార్థనలుతో ఆరాధనలు కొనసాగిస్తారు. అంటే కేకలు పెడబొబ్బలు పెట్టి ఆరాధించరను మాట అనేక మత శాఖలవాళ్ళ సంగీత బృందాన్ని సంగీత వాయిద్యాలను ఆరాధలో ప్రవేశపెడుతూ నానా గందరగోళం చేస్తారు.

దేవునికి కావలసిందేమిటి? దేవుని ఆరాధన గురించిన సంఘపు విధానాలను గురించి మనం ఏమని నమ్మాలి?[1] మన ఆరాధన దేవునికంగీకారంగా వుందన్న విషయం మనమేలా తెలుసుకొగలం? *దేవున్ని ఆరాధించడమనేది ఆత్మతోను సత్యముతోను అన్న వాస్తవాన్ని క్రైస్తవులు నమ్ముతారు.* ఈ సందర్భంలో ప్రకటించిన విధానాన్ని గమనిస్తూ అది వివరిస్తున్న మూడు విధానలను మనం గుర్తించవలసి యున్నది.

### యేసు చేసిన వ్యాఖ్య యొక్క సందర్భం

దాహమునకిమ్మని యేసు సమరయ స్త్రీని అడిగినాడు. యూదుడైనవాడు నాలాంటి సమరయ స్త్రీని అడుగుతున్నాడే అంటు ఆమె విస్తూ పోయింది. జీవజలమును యిస్తానని ఆమెకు ఆయన జవాబిచ్చాడు. ఆమె ఆ జీవజలముకోసం అడిగినప్పుడు ఆయన ఆమె తన భర్తను తీసికొని రమ్మన్నాడు. అందుకు ఆమె అయ్యా నాకు భర్త లేదు అని చెప్పింది. అందుకు యేసు యిలా అన్నాడు, "నాకు పెనిమిటి లేదని నీవు చెప్పిన మాట సరియే; నీకు అయిదుగురు పెనిమిట్లుండిరి, ఇప్పుడు ఉన్నవాడు నీ పెనిమిటి కాదు; సత్యమే చెప్పితివనెను" (యోహాను 4:17, 18). ఆయన ఒక ప్రవక్త అయుంటాడని ఆ స్త్రీ గ్రహించింది. యిక తన అవినీతిని కప్పిపుచ్చు ఆ పరిస్థితినంతా దారి మళ్లించడానికి ఒక పెద్ద వేదాంత పరమైన సత్యాన్ని ప్రేవేశపెట్టినంత పనేసింది. ఆమె యిలా అంది, "మా పితరులు ఈ పర్వతమందు ఆరాధించిరి గాని ఆరాధింపవలసిన స్థలము యెరూషలేములో ఉన్నదని మీరు చెప్పుదురని ఆయనతో అనగా" (యోహాను 4:20).

దానికి జవాబుగా, యేసు యిలా అన్నాడు, "అమ్మా, ఒక కాలము వచ్చుచున్నది; ఆ

కాలమందు ఈ పర్వతము మీదనైనను యెరూషలేములోనైనను మీరు తండ్రిని ఆరాధింపరు. నా మాట నమ్ముము; మీరు మీకు తెలియనిదానిని ఆరాధించువారు, మేము మాకు తెలిసినదానిని ఆరాధించువారము; రక్షణ యూదులలో నుండియే కలుగుచున్నది" (యోహాను 4:21, 22). దేవుని ఆరాధించడం అంటే ఆరాధన స్థలముతో ఎలాంటి నిమిత్తం లేదంటూ యేసు నొక్కి వక్కాణిస్తున్నాడు. సమరయులు వారేమిచేస్తున్నారో వారికి తెలియదు కాని యూదులకు మాత్రం తెలుసు. ఆరాధించే స్థలాన్ని గమనించి చూచినట్లయితే మోషే యొక్క ధర్మశాస్త్రం అములలోవున్నంతవరకు యూదులు దేవుని సత్యంతో ఆరాధిస్తున్నారు.

యేసు యింకా యిలా అన్నాడు, "అయితే యథార్థముగా ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది; అది ఇప్పుడును వచ్చేయున్నది; తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు; దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెననెను" (యోహాను 4:23, 24).

ఆరాధించుట అంటే యేసు యొక్క అభిప్రాయమేమంటే, ఎక్కడ ఏ స్థలంలో అనేది ప్రాముఖ్యం కాదు. ప్రతివారు సత్యముతో దేవుని ఆరాధించాలి. అంటే యేసు ఉద్దేశమేమంటే, అనాది కాలంగా ఆత్మతో సత్యముతో ప్రజలు దేవుని ఆరాధిస్తూనేయున్నారని అంటే ఆయన అర్థమేంటి? "సత్యము"తో అంటే వారు వాక్య ప్రకారం దేవుని ఆరాధించాలని యేసు యొక్క ఉద్దేశం (యోహాను 17:17 చూడుము). "ఆత్మతో" దేవుని ఆరాధించు అంటే ఆయన అర్థమేంటి? దేవుడు ఆత్మ, ఆత్మీయంగా ఉంటూ ఆయన స్వభావములో పాలుపొందుట. "ఆత్మతో" ఆరాధించుట అనేది నిర్ణయించిన స్థలమున ఆరాధించుటకు భిన్నమైనది. ఆరాధన అనేది బాహ్య పురుషునికి సంబంధించినది కాక అంతరంగ పురుషునికి సంబంధిచినది. నిజమైన ఆరాధన అనేది మనస్సు మరియు హృదయానికి సంబంధించినది మాత్రమే కాని బాహ్యా క్రియలకు సంబంధించినది కాదు.

యూదులకు సమరయులకు యేసు యిస్తున్న సందేశమిది. సమరయులు సత్యమును గురించిన ప్రాముఖ్యతను తెలుసుకోవాలి. వారికి సరియైన ఆవగాహన ఉన్నా వారు సరిగాని స్థలములో ఆరాధించుట వారి ఆరాధనను భంగంచేస్తుంది. యుదులు అంతరంగ యథార్థతను గుర్తించాలి. వారు సత్యముతో ఆరాధిస్తున్నారు అంటే, సరియైన స్థలములో – వారి హృదయం సరిగా లేకపోతే అది చాలదు. కాబట్టి వారు ప్రేమతో నింపి యుండనట్లయితే కృతజ్ఞతా బావాన్ని వారు కోల్పోయి యున్నట్లయితే, తీర్పుతీర్చు స్వభావంతో వున్నట్లయితే అంతే గాక కపట ప్రవర్తనతో వారు నిండియుంటే వారు దేవుని ఆరాధించుటను వారు దేవుని దృష్టిలో అపవిత్రం చేసినట్లే సుమా! తప్పుడు విధానంలో దేవుని ఎంతగా ఆరాధించినా వృథాయే ఏదో ఒక ఆచరణా విధానాన్ని గుడ్డిగా అనుసరిచడంతో సరిపోదు. యేసు చెప్పిన రీతిగా నిజమైన ఆరాధన అంటే దేవున్ని ఆరాధించడం సరైన హృదయంతో సరైన ఆత్మతో అంటూ యేసు ఉద్బోధించాడు సుమా!

### యేసు చేసిన ప్రతిపాదనకు మూడు అవసరతలు

యోహాను 4:24లో యేసు చెప్పిన మాటలద్వారా ఈ రోజుల్లో ఆరాధించడంలో యిమిడి యున్న మూడు ముఖ్యమైన విషయాలను గమనిద్దాం.

## ఆరాధన

క్రైస్తవ యుగంలో దేవున్ని సంతోషపెట్టాలంటే ఆయనను ఆరాధించాలి. వ్యక్తిగతంగా మనం దేవుని వాక్యాన్ని చదువుచూ, ప్రార్థనచేస్తూ పాటలు పాడుచూ కూడ దేవుని స్తూతించవచ్చు (యాకోబు 5:13; అపొస్తలుల కార్యములు 16:25 చూడుము). ఈ దినాల్లో, సమాజముగా కూడి తన ప్రజలు తనను ఆరాధించాలని దేవుడు కోరుచున్నాడు (హెబ్రీయులకు 10:24, 25; 1 కొరింథీయులకు 14 చూడుము).

## ఆత్మతో ఆరాధించుట

మనము ఆత్మతో ఆరాధించాలి. ఆయనను మనం "ఆత్మతో" ఎలా ఆరాధించగలము? ఆత్మతో ఆరాధించుటకు ఎలాంటి హృదయం, ఎలాంటి మనసు, ఎలాంటి భావన కావాలి?

*మన హృదయంతో దేవుని తప్పక ఆరాధించాలి.* 1 కొరింథీయలకు 14వ అధ్యాయంలో పౌలు యీ విషయాన్ని స్పష్టం చేశాడు. ప్రేక్షకులకు గాని, యింకా అర్థంగాకుండా హాజరయ్యే ఏవ్యక్తికి ఆరాధన అంటే విలువ తెలియదు. ఆయన యిలా అంటున్నాడు, "నేను భాషతో ప్రార్థన చేసినయెడల నా ఆత్మ ప్రార్థనచేయును గాని నా మనస్సు ఫలవంతముగా ఉండదు" (1 కొరింథీయులకు 14:15).

*కృతజ్ఞతాభావంతో మనం దేవుని ఆరాధించాలి.* ఎఫెసీయులకు 5:18–20 యిలా చెబుతూంది,

> … మరియు మద్యముతో మత్తులైయుండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు అయితే ఆత్మ పూర్ణులైయుండుడి. ఒకనినొకడు కీర్తనలతోను సంగీతములతోను ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించుచు, మీ హృదయములలో ప్రభువైన యేసు క్రీస్తుపేరట సమస్తమునుగూర్చి తండ్రియైన దేవునికి ఎల్లప్పుడును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు.

మరియు కొలొస్సయులకు 3:16, "సంగీతములతోను కీర్తనలతోను ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధి చెప్పుచు కృపా సహితముగా మీ హృదయములలో దేవుని గూర్చి గానము చేయుచు, సమస్తవిధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి." మనము ఆయనను ఆరాధిస్తున్నప్పుడు మన హృదయాలు ఆయన చేసిన మేళ్ల పట్ల కృతాజ్ఞతా భావంతో నిండియుండాలి,[2] "అన్నింటి విషయంలో కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి."

*వినయ హృదయంతో దేవుని మనం ఆరాధించాలి.* మనం ఒక సహవాసంగా సమకూడి దేవుని ఆరాధించునప్పుడు మన ఆలోచనలు సుంకరి ఆలోచనలవలె యుండాలి. ఆ విషయం లూకా సువార్తలోని ఉపమానంలో యున్నది. లూకా 18:9–14: "సుంకరి దూరముగా నిలుచుండి, ఆకాశమువైపు కన్ను లెత్తుటకైనను ధైర్యముచాలక రొమ్ము కొట్టుకొనుచు – దేవా, పాపినైన నన్ను కరుణించుమని పలికెను" (13 వచనం; లూకా 17:10 కూడా చూడుము). ఈ ఉపమానాన్ని చెప్పేటప్పుడు యేసు యిలా అన్నాడు, "సుంకరి నీతిమంతుడుగా తీర్చబడి యింటికి" వెళ్లినాడు అని అన్నాడు (లూకా 18:14), స్వ–నీతి పరుడైన పరిసయ్యుడు సరైన తీర్పు పొందకుండానే యింటి ముఖం పట్టినాడు. పరిసయ్యుని ప్రార్థనలో పాప క్షమాపణ లేదు అందుచేత రక్షణ భాగ్యం పొందకుండానే యిల్లు చేరినాడు.

*క్షమించే హృదయం కలిగి మనం దేవుని ఆరాధించాలి.* మనం మన పాపాలకోసం క్షమాపణ కోరుతూ దేవుని ఆరాధించడం మాత్రమే కాదు గాని యితరులను క్షమిస్తూ క్షమాపణ హృదయంతో మనం ఆరాధించాలి. ఇతరులను మనం క్షమించుట అనే షరతుమీదనే యేసు మనలను క్షమిస్తానని మాట యిచ్చాడు (మత్తయి 16:14, 15). ఏ వ్యక్తియైనా సరే తనను తన సహోదరులనుండి వేరు చేసే ఏ సమస్యనైనా పరిష్కరించుకున్న తర్వాత వచ్చి దేవున్నిఆరాధించాలి (మత్తయి 5:23, 24).

*ప్రేమతో కూడిన హృదయంతో మనం దేవుని ఆరాధించాలి.* దేవుని ఆరాధించడానికి ప్రేమ మనలను ప్రోత్సాహిస్తుంది! అంతే కాదు మన సహవాసంలో తోటి ఆరాధకులను కూడా మనం ప్రేమింప బద్ధులైయున్నాము. దేవుని ఆరాధించడానికి సంఘమంతా సమకూడినప్పుడు ఒకరి క్షమార్థం మరొకరు విశాల భావంతో ఆరాధిస్తాం. సమాజముగా కూడినప్పుడు ఒకరినొకరు ప్రోత్సాహించు కొనవలెను (హెబ్రీయులకు 10:24, 25). మనం పాడుతూన్నప్పుడు, "ఒకరితోనొకరం సంభాషిస్తున్నట్లున్నాం" (ఎఫెసీయులకు 5:19), "సంగీతములతోను కీర్తనలతోను ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు బుద్ధి చెప్పుచు" (కొలొస్సయులకు 3:16). ప్రభువు బల్లలో పాల్గొన్నప్పుడును మనలను మనం పరీక్షించుకొనవలసియున్నది ("పరిక్షించుకొనవలను"; KJV చూడు) ప్రభువు శరీరమని కూడా సరిగా పరీక్షించుకోవాలి (1 కొరింథీయులకు 11:29). ప్రేమ మనలను ఒకరికొకరిని సన్నిహితం చేస్తుంది. ఐక్యముగా ఆరాధించడం ద్వారా గొప్ప ఫలితాలు దాగియూంటాయి (రోమీయులకు 15:5, 6 చూడండి).

*మనం పూర్ణ హృదయంతో దేవుని ఆరాధించాలి.* "యెహోవాను స్తుతించుడి యథార్థవంతుల సభలోను సమాజములోను పూర్ణహృదయముతో నేను యెహోవాకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించెదను" (కీర్తనలు 111:1; KJV). నిజంగా ఆరాధించేవాడు ఆరాధనలో లీనమైపోతాడు. "సమకూడని హృదయాలకు" అరాధనా సమయం అంటే అంత పట్టింపు యుండదు (యాకోబు 1:6–8)లోక తలంపులతో నింపియుండి ఎవరూ కూడ దేవుని ఆరాధించలేరు సుమా.

*ఆసక్తి గల హృదయంతో మనం దేవుని ఆరాధించాలి.* మనం ఆరాధించునప్పుడు కొర్నేలి వలె స్పందించాలి, అతడు పౌలుతో ఎమన్నాడంటే, "వెంటనే నిన్ను పిలిపించితిని నీవు వచ్చినది మంచిది. ప్రభువు నీకు ఆజ్ఞాపించినవన్నియు వినుటకై యిప్పుడు మేమందరము దేవుని యెదుట ఇక్కడ కూడియున్నామని చెప్పెను" (అపొస్తలుల కార్యములు 10:33బి). బోధించబడుటకు మరియు హెచ్చరింపబడుటకు సమాజపు కూడికకు ఆరాధనకు సమయానికి హాజరవడం కూడ నేర్చుకోవాలి సుమా.

*సంతోష హృదయంతో దేవుని ఆరాధించాలి.* "మీలో ఎవనికైనను శ్రమ సంభవించెనా? అతడు ప్రార్థనచేయవలెను ఎవనికైనను సంతోషము కలిగెనా? అతడు కీర్తనలు పాడవలెను" (యాకోబు 5:13). క్రైస్తవులెందుకు పాటలు పాడాలి? ఎందుకంటే, దేవునిద్వారా ఆశీర్వాదింపబడినారు కాబట్టి, అందువల్ల కృతజ్ఞతా భావంతో ఆనందపరవశులౌతారు. ఆ ఆనందం పాట రూపంలో బైటకొస్తుంది (అపొస్తలుల కార్యములు 2:46బి, 47; 16:25; కీర్తనలు 122:1).

*ఇచ్చే హృదయంతో మనం దేవుని ఆరాధించాలి.* వారంలోని మొదటి దినం దేవుని

ఆరాధించడానికి మనం సమకూడినప్పుడు మన సంపాదనలోనుండి ఆయనకివ్వాలి (1 కొరింథీయులకు 16:1, 2). మనం ఆరాధించడం ద్వారా అంతకంటే, ఎక్కువ యిస్తాము. వాస్తవానికి మనమిలా పాడుతాం, "కాబట్టి ఆయనద్వారా మనము దేవునికి ఎల్లప్పుడును స్తుతియాగము చేయుదము, అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు, జిహ్వాఫలము అర్పించుదము" (హెబ్రీయులకు 13:15); మన ప్రార్థనలు పరిమళ హోమంగా ఆయనకర్పించబడతాయి. (ప్రకటన 5:8). ఈ నూతన నిబంధన యుగంలో మనం జంతు బలులు అర్పించనవసరం లేదు; మన సంగీతములద్వారా, ఆరాధన ప్రార్థనల ద్వారా పరిమళహోమంగా మన హృదయాలను ఆయన కర్పించగలము!

*ఎంతో ఆనందోత్సాహాలతో ఈహాత్మకంగా దేవుని ఆరాధించాలి.* ఆరాధనలో మన మనస్సును కేంద్రీకరించి సరైనా ఆలోచనా అవగాహనలతో ఆయనను ఆరాధిస్తే ఎంతో గంభీరంగావుంటుంది. కేవలం నోటి నుండి మాత్రమే కాదు హృదయాంతారాళ్లల్లోంచి ఉబికి వచ్చే ఆరాధనెంతో గొప్పది. దేవుని మన రక్షణార్థమై తన ఏకైక కుమారుని అనుగ్రహించాడన్న భావం మనలను కన్నీటి మయం చేస్తుంది సుమా.

**సత్యముతో ఆరాధించుట**

కేవలము ఆత్మతో మాత్రమే కాదు ఆరాధించునది, సత్యముతోను ఆరాధించివలెను – దేవుడు తన బైబిలు ద్వారా సెలవిస్తున్నాడు. ఒక సంఘముగా ఆయనను సత్యముతో ఆరాధించుచున్నామా?

*క్రమమైన విధానంలో దేవున్ని మనం ఆరాధించాలి.* క్రైస్తవులనబడినవారు క్రమముగా కూడుకొనుట మానుకొనవద్దు అంటూ హెబ్రీ గ్రంథకర్త హెచ్చరించాడు (హెబ్రీయులకు 10:25), ఈ గ్రంథ రక్త సంఘాలతోనే కాదుగా వ్యక్తిగత క్రైస్తవులకు కూడా హెచ్చరిక చేస్తున్నాడు.

*ప్రభువు దినమందు అనగా వారంలోని మొదటి రోజు దేవుని ఆరాధించాలి.* క్రొత్త నిబంధన మరియు ఆది సంఘ క్రైస్తవ గ్రంథకర్తలు ఈ విషయాన్ని ఋజువుచేస్తున్నారు. సంఘమంతయు వారంలోని మొదటి దినమున సమాజముగా కూడి ఆరాధించెదరు (అపొస్తలుల కార్యములు 20:7; 1 కొరింథీయులకు 16:1, 2).

*వారంలోని మొదటి దినాన అందరం సమకూడినప్పుడు ప్రభువు బల్లలో పాలుపొందవలెను.* అపొస్తలుల సూచనల ప్రకారము మొదటి శతాబ్దపు సంఘము వారము లోని మొదటి రోజు ఆరాధించు సమాజంలో ప్రభువు బల్లలో పాలుపొందినారు (అపొస్తలుల కార్యములు 20:7).

*వారములో మొదటి రోజు సమాజముగా కూడినప్పుడు మనకు కలిగిన దానిలోనుండి యివ్వాలి.* క్రొత్త నిబంధన సంఘం కొన్ని కార్యక్రమాలను డబ్బు వసూలు చేయుటకు నిర్వహించలేదు లేక వస్తువులను అమ్మి డబ్బు కూర్చుకో లేదు కాని సభ్యుల ఔదార్య పూర్వకమై స్వచ్ఛార్పణలవలను సహాయం పొందుతుంది. వారు దేవుని ఆజ్ఞకు లోబడి వారికి కలిగిన దానిలో నుండి యిచ్చిరి (1 కొరింథీయులకు 16:2).

*మనం సమాజంగా కూడినప్పుడు మనమంతా కలిసి ప్రార్థించాలి* (అపొస్తలుల కార్యములు 2:42). సంఘమంతా కలసివచ్చి సమాజంగా ప్రార్థించి, దేవుని ఆరాధిస్తున్నప్పుడు దాన్నెవరు

వేలెత్తి చూపించరు.

*వాక్యాన్ని బోధించేటప్పుడు అందరూ కలిసి బైబిలు పఠనం చేస్తారు* (అపొస్తలుల కార్యములు 2:42; 20:7). మొదటి శతబ్దంలో క్రీస్తు సంఘాలు కూడుకొన్నప్పుడు దేవుడేమి బోధించినాడో వినడం ప్రాముఖ్యం. ఈ రోజుల్లో కూడ సంఘాల్లో బోధించేటప్పుడు దేవుడు వారికిచ్చిన విషయాలకు మరేది కలపకూడదని మాత్రం మర్చిపో కూడదు.

*ఆరాధించడానికి మనం సమకూడినప్పుడు పాటలు పాడాలి* (ఎఫెసీయులకు 5:19; కొలొస్సయులకు 3:16). ప్రతివారు పాటలు పాడాలి. ఆది సంఘంలో సంగీతం సంఘంనుండే సమకూడేదిగాని, ప్రత్యేక సంగీతం అందించే గాయకులుగాని సంగీతబృందం (క్వయర్) వుండేది కాదు. సంగీతం ప్రత్యేక సంగీత వాయిద్యాల సహకారంతో సంయుక్తంగా జరిగేది కాదు, క్రొత్తనిబంధన మరియు సంఘ చరిత్రకారులు ఆ విషయాన్ని స్పష్టం చేస్తున్నారు. ఈ రోజున సంఘంలో ఏలాంటి సంగీతం వాయిద్యాలు వాయించాలి అన్నదానికి మొదటి శతాబ్దంలోనే వివరాలున్నాయి. సంగీత వాయిద్యాలు సంఘానికి బైట మాత్రమే సభల్లో, సమావేశాల్లో వాడుకోవచ్చు, యూదా మతంలో సంగీత వాయిద్యాలు వాడటం దేవాలయంలో ఒక భాగంగా మాత్రమేయున్నది. అందువల్ల సంఘ ఆరాధనల్లోనుండి ఆ అలవాటు పూర్తిగా తొలగించబడినది. ఎందుచేతననగా, ఆపొస్తలుల బోధలకు వారు స్పదించినందున. ఈ వాయిద్యాలు వాడకుండ వారున్నారు. అంటే అది ఒక కారణంగా చేశారు. ఎంటి ఆ కారణం? క్రైస్తవ యుగంలో ఆరాధనలో అవి వుండ కూడదని దేవుడు చెప్పియున్నాడు కాబట్టి సుమా!

## ముగింపు

ఈ రోజుల్లో మనం ఎలా ఆరాధిస్తే ఏమవుతుంది? ఒకరి హృదయం ఆయన పట్ల సరైనదిగావుండి ఆరాధించగల్గినట్లయితే యిక అంతకంటే దేవునికేంకావాలి? చెప్పండి? ఆయన యివన్ని పట్టించుకోడు అంతేనంటారు? ఈ ప్రశ్నకు జవాబు పొందాలంటే, దేవుడు తన ప్రజలు ఆయనను ఎలా ఆరాధించారు అన్న విషయాన్ని ఎంత ప్రాముఖ్యమైనదిగా భావించాడో అన్న విషయం అర్థంచేసుకోవాలి. దేవుని ఆరాధించడానికి దేవుడు చెప్పిందల్లా తుచాతప్పక మనం పాటించనవసరం లేదనుకొనేవారు అలా చేయడంవల్ల కలిగే పరిణామాలేంటో అంటే ఆయన వాక్యాన్ని బోధించుట, అనుసరించుట అనేవాటిని గురించి (గలతీయులకు 1:8, 9; 2 యోహాను 9; మత్తయి 15:9; ప్రకటన 22:18, 19 చూడండి).

యేసు క్రీస్తును అనుసరిస్తున్నామంటూ చెప్పుకునే అనేక సంఘాలు ఈ రోజున ఎన్నెన్ని రకాలుగా ఆరాధనలు కొనసాగిస్తున్నారు? ఇక్కడ ప్రశ్న రక రకాలైన ఆరాధనా విధాలను గురించి "ప్రజలు ఏమనుకొంటున్నారు?" అన్నది కాదు లేదా "మనకు ఏది నచ్చింది?" కాదు నిజమైన ప్రశ్న ఏమనగా, "దేవుడేమి కొరుకొంటున్నాడు?" మనం ఆత్మతోను సత్యంతోను ఆయనను ఆరాధింతుము గాక.

---

సూచనలు

[1]ఈ పాఠం కాయ్ రోపర్ గారి చేసిన "ఆత్మతో సత్యముతో ఆరాధిస్తూ దేవుని సమీపించుట" అనే రెండు ప్రసంగాలనుండి సేకరించబడింది. ఆయన టూవూంబా క్రీస్తు సంఘం, టూవూంబం, క్యూన్‌ల్యాండ్, ఆస్ట్రేలియా, అక్టోబరు 2003లో ప్రసంగించారు. [2]కృతజ్ఞతా భావంతో దేవున్ని ఎలా స్తుతించి ఆరాధించాలో అనేక కీర్తనల్లో పొందుపరచబడినవి, కీర్తనలు 136:1; 100:4, 5; 95:2.